RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
విలేకరులు కావలెను
తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న మన సాక్షి గొంతుక (RNI:TGTEL/25/A0237) తెలుగు దినపత్రిక మరియు మన సాక్షి గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.
Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ఆంధ్రప్రదేశ్ సంచిక01 సంపుటి104 పేజీలు 04 ఆదివారం28సెప్టెంబర్2025



# ఆటో డ్రైవర్ల సేవలో పథకం

మన సాక్షి గొంతుక డెస్క్ అసెంబ్లీ సాక్షిగా సీఎం చంద్రబాబు మరోసారి ఆటో డ్రైవర్ల ఆర్థిక సాయంపై సీఎం చంద్రబాబు నాయుడు స్పందించారు. వచ్చే నెల 4న ఆటో డ్రైవర్లకు ఆర్థిక సహాయం అందిస్తామన్నారు..అక్టోబర్ 4వ తేదీన 'ఆటో డ్రైవర్ల సేవలో' కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నాం. చాలా ఆలోచించి పేదల సేవలో అనే పేరు పెట్టాం. టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీలు కలిసి ఎన్నికలకు వెళ్లాయి.అభివృద్ధి-సంక్షేమం-సుపరిపాలన ద్వారా రాష్ట్ర పునర్ నిర్మాణం చేస్తామని చెప్పాం. నాడు చెప్పాం.. నేడు చేసి చూపుతున్నాం. ఆటో డ్రైవర్ల సేవలో పేరుతో ప్రతి ఏడాది రూ.15 వేలు ఇస్తాం. అక్టోబరు 4వ తేదీన ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నాం. 2,90,234 మంది డ్రైవర్లు ఆటో డ్రైవర్ల సేవలో పథకంలో లబ్దిదారులుగా ఉన్నారు.




# 'స్థానిక' ఎన్నికలపై ఈసీ కసరత్తు

మన సాక్షి గొంతుక డెస్క్ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలకు నగారా త్వరలో మోగనుంది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు కోసం రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో ఎన్నికల నిర్వహణకు మార్గం సుగమమైంది. నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల సంఘం శనివారం వివిధ విభాగాల ఉన్నతాధికారులతో కీలక సమావేశం నిర్వహించింది.తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలపై రాష్ట్ర ఎన్నికల సంఘం సమావేశం నిర్వహించింది. ఉన్నతాధికారులతో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణికుముదినీ భేటీ అయ్యారు. ఈ సమావేశంలో సీఎస్ రామకృష్ణారావు, అదనపు డీజీ మహేశ్ భగవత్, పంచాయతీరాజ్, ఆర్థిక శాఖల ముఖ్యకార్యదర్శులు, ఎక్సైజ్ కమిషనర్ తదితరులు హాజరయ్యారు.

# తొక్కిసలాట లో31 మంది మృతి



మన సాక్షి గొంతుక డెస్క్ తమిళగ వెట్రీ కజగం (టీవీకే) అధినేత విజయ్ ర్యాలీలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. తమిళనాడులోని కరూర్‌లో జరిగిన విజయ్ నిర్వహించిన ర్యాలీలో తొక్కిసలాటలో కనీసం 31 మంది మరణించారు.అయితే ఈ ఘటనలో పెద్ద సంఖ్యలో ప్రజలు గాయపడగా... వారిలో పలువురి పరిస్థితి విషమంగా ఉంది. దీంతో మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని భావిస్తున్నారు. ఈ ఘటనలో 31 మంది మరణించారని తమిళనాడు ఆరోగ్య శాఖ మంత్రి మా సుబ్రమణియన్ తెలిపారు. మృతుల్లో 6 మంది పిల్లలు, 16 మంది మహిళలు కూడా ఉన్నారని చెప్పారు.

# ఇట్లుంటది తెలంగాణ..

## గుజరాత్ మోడల్ కాదు తెలంగాణ మోడల్

మన సాక్షి గొంతుక డెస్క్ "కొంతమంది అప్పుడప్పుడు తెలంగాణ ఎక్కడున్నది? తెలంగాణ ఎట్లుంటది? అని అడుగుతున్నరు. వారందరికీ ఇక్కడి నుంచే చెబుతున్నా. తెలంగాణ ఇక్కడే ఉంది.. ఇట్లుంటది తెలంగాణ. ఇదే తెలంగాణ స్ఫూర్తి, తెలంగాణ చైతన్యం, తెలంగాణ భవిష్యత్తు" అని సీఎం రేవంత్ అన్నారు. తెలంగాణ గడ్డపై ప్రజలను మోసగించినోళ్లు చరిత్రలో కలిసిపోయారని చెప్పారు. అయినా.. కొంత మంది తాము కారణ జన్ములమని, తమ కుటుంబమే తెలంగాణ అని భావించారని పరోక్షంగా కేసీఆర్ కుటుంబాన్ని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. చివరికి వారు తెలంగాణ చరిత్రలో నమ్మకద్రోహులుగా నిలిచిపోయారన్నారు. దేశానికి కావాల్సింది గుజరాత్ మోడల్ కాదు.. తెలంగాణ మోడల్. మనమేంటో సత్తా చూపించాలి. నిన్నటివరకు మీరు నిరుద్యోగులు. రేపటి నుంచి ఆఫీసర్లు. అధికారులుగా బాధ్యతగా వ్యవహరించాలి. 4 కోట్ల ప్రజల అభివృద్దే లక్ష్యంగా ఉండాలి" అని గ్రూప్-1 విజేతలనుద్దేశించి సీఎం రేవంత్ అన్నారు.



# అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు



మన సాక్షి గొంతుక డెస్క్ అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని, పేదలు ఆత్మగౌరవంగా బతికేలా ప్రభుత్వం కృషి చేస్తోందని రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ప్రజాప్రభుత్వంలో ప్రతి నియోజకవర్గానికీ 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని, గ్రామాల్లో పనులు పూర్తి చేసుకుని గృహ ప్రవేశాలు జరుగుతున్నాయని చెప్పారు.

మన సాక్షి
గొంతుక
శనివారం27సెప్టెంబర్2025

# ఉద్యోగులు అభినందనలు

## అసిస్టెంట్ సూపరింటెండెంట్గా శ్రీరాంరెడ్డి..



మన// సాక్షి //గొంతుకు//గోదావరిఖని// గ్రూప్1ఫలితాలకు సంబంధించి ప్రభుత్వం విడు దల చేసిన జాబితాలో ఎన్టీపీసీ కృష్ణానగర్కు చెందిన ముద్దసాని శ్రీరాంరెడ్డి ఎక్సైజ్శాఖలో అసి స్టెంట్ సూపరింటెండెంట్ పోస్టును సాధించాడు. ఎన్టీపీసీ ప్రాంతంలో వ్యాపారిగా ఉన్న ముద్దసాని శ్రీనివాసడ్డి పెద్ద కొడుకు శ్రీరాంరెడ్డి గ్రూప్1 పరీక్షలో 144వర్యాంకు సాధించాడు. తాజాగా ప్రభుత్వం ఆయా ర్యాంకులకు సంబంధించి అభ్యర్థులకు పోస్టుల జాబి తాను విడుదల చేసింది. ఈమేరకు శ్రీరాంరెడ్డి ఎక్సైజ్ అసిస్టెంట్ సూప రింటెండెంట్ పోస్టుకు ఎంపికయ్యాడు. శ్రీరాంరెడ్డి 1నుంచి 10వతరగతి ఎన్టీపీసీ టీటీఎస్లోలోని సన్దేవ స్కూల్ఆఫ్ ఎక్సెన్స్లో చదివాడు. ఇంటర్మీడియెట్ హైదరాబాద్లోని ఎఫ్ఐఐటి జెఈఈ కాలేజీలో చదివాడు. నిట్ వరంగల్ లో బీటెక్ సివిల్ ఇంజనీరింగ్ పూర్తి చేశాడు. పోటీపరీక్షలు ప్రిపేర్ అయిన శ్రీరాంరెడ్డి రాష్ట్ర ప్రభుత్వం 2024 అక్టోబరులో నిర్వహించిన గ్రూప్1పరీక్షరాసి144వర్యాంకు సాధించాడు.ప్రణాళికాబద్దంగా చదివాను..-శ్రీరాంరెడ్డిగ్రూప్1పోటీపరీక్షకు సంబంధించి ప్రణాళికాబద్ధంగా ప్రిపేర్ అయ్యాను. అంతకుముందు యూపీఎస్సీ కోసంచేసిన ప్రిపరేషన్ నాకుఎంతో ఉపయో గపడింది. గ్రూప్1విషయంలో రోజుకు 4గంటలపాటు ప్రిపేర్ అయ్యాను. భవిష్యత్లో యూపీఎస్సీర్యాంకు సాధించేందుకు ప్రయత్నం సాగిస్తాను.

# ఘనంగా బాపూజీ 110 వ జయంతి వేడుకలు

## బాపూజీ జయంతి సందర్భంగా చీరల పంపిణీ





మన సాక్షి గొంతుక న్యూస్: మంచిర్యాల జిల్లా శనివారం రోజున మంచిర్యాల జిల్లా కేంద్రంలోని 28 వ వార్డు లక్ష్మీ నగర్ కాలనీలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ముద్దు బిడ్డ తెలంగాణ జాతి పిత మూడు తరాల ఉద్యమ నాయకుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ గారి 110 వ జయంతిని మంచిర్యాల జిల్లా శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికన్న ముందు బాపూజీ చిత్రపటానికి పలువురు నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ గారి ఆశయం అయినా సామాజిక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం రాజకీయాలకు అతీతంగా ప్రజలందరూ పోరాడాలని , బాపూజీ జీవిత చరిత్రను పాఠ్యాంశాలల్లో పొందు పరచాలని , బాపూజీ  కాంశ్య విగ్రహాలను జిల్లా , మండల , పట్టణ కేంద్రాలలో ప్రభుత్వమే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసినారు. మేమెంతో మకాంత రాజకీయ వాటా కోసం పోరాడాలని , రాబోయే స్థానిక సమస్థల ఎన్నికలల్లో మన సత్తా తెలంగాణ వ్యాప్తంగా చాటాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ కారుల ఐక్య వేదిక అధ్యక్షుడు , శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి , బీసీజేఏసీ నాయకుడు గజెల్లి వెంకటయ్య, నాయకులు జంజీరల నారాయణ , దేవులపల్లి రామస్వామి , బొద్దున బాపూజీ , డిఎస్సి బోస్ , మోతె రాందాస్, మామిడాల సత్యనారాయణ , అడిచర్ల రాజేశం , పరిష శ్రీనివాస్ , చిప్ప రామస్వామి , ఎనగంటి శ్రీనివాస్, వేముల అశోక్ , విశ్రాంత సంఘం నాయకులు గూడ రాజిరెడ్డి , చొప్పదండి బాపు , బిల్ల రాజయ్య , కె పోచయ్య , ప్రేమ్ రావు తదితరులు పాల్గొన్నారు.. ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా స్థానిక మునిసిపల్ కార్పొరేషన్ లో విధులు నిర్వహిస్తున్న పరిశుద్ధ మహిళా మణులకు చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.



# సిబ్బందికి దసరా కానుకగా దుస్తుల పంపిణీ

-దసరా పండుగ పేద ప్రజలలో వెలుగులునింపాలి
మంతన్ గౌరెల్లి మాజీ ఎంపీటీసీ కొర్ర జ్యోతి అరవింద్

మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం: రంగారెడ్డి జిల్లా యాచారం మండల పరిధిలోని మంతన్ గౌరెల్లి గ్రామంలో ప్రతి ఏటా దసరా పండుగ కు గ్రామపంచాయతీ సిబ్బందికి మాజీ ఎంపీటీసీ కొర్ర జ్యోతి అరవింద్ నాయక్ దుస్తుల పంపిణీ చేసి సద్దుల బతుకమ్మ దసరా శు భాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ మన గ్రామ ప్రజల పైన ఉండాలని, గ్రామ అభివృద్ధి చెందాలని, రైతులు పండించిన పంటలతో, మురిసిపోవాలని,ఆయురారోగ్యలతో సుఖ సంతోషాలతో దసరా పండుగ చేసుకోవాలని,పేద ప్రజలలో వెలుగులు నింపాలని అమ్మవారిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో మంతన్ గౌరెల్లి  మాజీ ఎంపీటీసీ కొర్ర జ్యోతి అరవింద్ నాయక్, గ్రామ శాఖ అధ్యక్షులు కడారి యాదయ్య, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కిషన్ నాయక్, ఆర్ సీతారాం, ఎస్ లింగా, ఎస్ రమేష్ నాయక్, ఆర్,శ్రీను జెసిబి,జంగయ్య, పి యాదయ్య, కె నర్సింగ్  బి కిట్టు  ఆర్ శ్రీకాంత్ ఆర్,మహేందర్ రాహుల్ గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



# ఉద్యోగుల ఐక్యతకు ప్రతీకగా బతుకమ్మ సంబరాలు

నాలుగవ తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు గీట్ల సుమీత్

మన సాక్షి గొంతుక న్యూస్: మంచిర్యాల జిల్లాతెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గీట్ల సుమీత్ మాట్లాడుతూ %-% భగవంతుని ఆశీస్సులతో అందరు సుఖసంతోషాలతో ఉండాలని కోరుతూ, మళ్ళీ వచ్చే సంవత్సరం లోపు తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగులకు ఇంటి స్థలాలు మంజూరైతే, తెలంగాణ నాల్గవ తరగతి హౌసింగ్ సొసైటీ ప్రాంగణంలో బతుకమ్మ వేడుకలు నిర్వహించాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. చిన్న స్థాయి ఉద్యోగులైన తమపై దేవుని అనుగ్రహం ఎల్లప్పుడూ ఉండాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కవిత రాణి, కోశాధికారి సుజాత, అసోసియేట్ అధ్యక్షులు శ్రీలత, శోభ, సునీత, ముంతాజ్ అలీ ఖాన్, గోవర్ధన్, శ్రీనివాస్, జయప్రద తదితరులు పాల్గొన్నారు.




# రైతులు శ్రద్ధ వహిస్తే పంట నష్టాలు తగ్గుతాయి

మన సాక్షి గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా నేన్నెలాభారీ వర్షాల కారణంగా పూల తోటల్లో ఏర్పడిన సమస్యలను పరిశీలించేందుకు జిల్లా హార్టికల్చర్ అధికారి అనిత నెన్నెల మండలంలోని ఆవడం, కొత్తూరు గ్రామాల్లోని తోటలను స్వయంగా సందర్శించారు. ఈ సందర్భంగా రైతులకు పలు సూచనలు చేశారు.హార్టికల్చర్ అధికారి మాట్లాడుతూ 1. నీటిని తొలగించి డ్రెయినేజ్ మెరుగుపరచాలి. తక్కువ ఎత్తు ఉన్న బెడ్లలో నీరు నిల్వ ఉండకుండా మట్టిలో చిన్న కాలువలు చేయాలని సూచించారు.2. గాలి, వర్షం ప్రభావిత మొక్కలకు మద్దతు ఇవ్వాలి. పొడవైన మొక్కలకు వెదురు కర్రలు కట్టి నిలబెట్టడంతో పాటు విరిగిన కొమ్మలు తొలగించాలని సూచించారు.3. రోగాలు, పురుగులను నివారించాలి. వాన అనంతరం తేమలో శిలీంధ్రాలు, ఆఫిడ్స్ వంటి పురుగులు పెరగకుండా ట్రైకోడెర్మా, కాపర్ ఆక్సీ క్లోరైడ్, కార్బెండాజిమ్, మాంకోజెబ్ వంటి ఫంగిసైడ్స్ పిచికారి చేయాలని, వేపనూనె ద్రావణం వాడితే కీటకాలను అదుపులో ఉంచవచ్చని తెలిపారు.4. నేల పోషకాలను పునరుద్ధరించాలి. వర్షంతో పోషకాలు కొట్టుకుపోయే అవకాశం ఉండడంతో డిఏపి, యూరియా లేదా వర్మి కంపోస్ట్, ద్రవ ఎరువులు వాడాలని సూచించారు.5. కత్తిరించడం, శు భ్రం చేయడం చేయాలి. దెబ్బతిన్న పువ్వులు, పసుపు ఆకులు, బలహీన కొమ్మలను తొలగించి గాలి ప్రసరణ మెరుగుపరచడంతో పాటు వ్యాధి నివారణకు సాఫ్ వంటి తేలికపాటి ఫంగిసైడ్స్ పిచికారి చేయాలని తెలిపారు.“ఈ సూచనలు పాటిస్తే పూలతోటలు త్వరగా పునరుద్ధరించబడతాయి. రైతులు శ్రద్ధ వహిస్తే పంట నష్టాలు తగ్గుతాయి” అని అధికారి చెప్పారు.ఈ కార్యక్రమంలో ఆవడం, కొత్తూరు గ్రామాల రైతులు పాల్గొన్నారు.



# కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు ఘనంగా

జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం సెప్టెంబర్ 27 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి(గంగాధర మధుసూదన్) గొల్లపెల్లి మండలం రంగాధమునిపల్లి గ్రామం లో ఆదివారం కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను ఘనంగా ని పద్మశాలి సేవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించరు.ఈ సందర్భంగా కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేశారు.ఈ కార్యక్రమం లో మాటేటి పోషమాళు ్ళ,యువజన సంఘం అధ్యక్షుడు క్యాస గంగాధర్,మాటేటి తిరుపతి,పెధురి రాయమల్లు, తాజా మాజీ సర్పంచ్ హనుమంత రెడ్డి జిల్లా అనిల్ కుమార్ మాజీ ఉపసర్పంచ్ భాస్కరాచారి క్యాస గంగాధర్ మాటేటి తిరుపతి  గుతుకుల రమేష్, ఎనగాదుల కాంలాకర్, మాటేటి స్వామి, పెధురి కుమారస్వామి, చింత కింది స్వామి గంగయ్య అమర్నాథ్ సత్య గుంతకల రమేష్  గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# అమ్మవారిని దర్శించుకున్న జగిత్యాల టౌన్ సిఐ కరుణాకర్



జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం సెప్టెంబర్ 27 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి (గంగాధర మధుసూదన్)గొల్లపెల్లి మండల కేంద్రంలోని భక్తాంజనేయ స్వామి దేవాలయంలో విజయదుర్గ సేవాసమితి వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి శరన్నవరాత్రి ఉత్సవాలలో శనివారం పంచమి ఆరవ రోజు నా జగిత్యాల సిఐ కరుణాకర్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అమ్మవారు భక్తులకుశ్రీ కాత్యాయని రూపం లో దర్శనం ఇచ్చారు. స్థాపిత దేవతల పూజ,మహాపూజ,మహా అభిషేకం మంత్రపుష్పం తీర్థ ప్రసాద  మంత్రపుష్పం,వితరణ, నైవేద్యము బెల్లం,పులిహోర, హారతి మంత్రపుష్పం తీర్థప్రసాదం, సమర్పించారు.పూజలు, అనంతరం అమ్మవారికి మంగళహారతి,తీర్థ ప్రసాద, ఈ కార్యక్రమాలు కన్నుల పండగ జరిగాయి. ఈ కార్యక్రమంలో  గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్ వన్ లో సత్తా చాటిన గోవిందాపురం(ఏ) గ్రామ వాసి



మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్బోనకల్ మండల పరిధిలోని గోవిందాపురం(ఏ) గ్రామ వాసి భాగం రాము,గీతాదేవిల కుమార్తె(భాగం నారాయణరావు నిర్మలాదేవి మనవరాలు) భాగం నిఖిల గ్రూప్ వన్లో సత్తా చాటి జిల్లా పంచాయతీ అధికారి (డీపీఓ) పోస్ట్ సాధించింది.మొదటి నుండి చదువుల్లో రారాణి గానే నిలిచింది.పదవ తరగతి వరకు డీఏవి పబ్లిక్ స్కూల్లో చదివి,విజయవాడ (గొల్లపూడి)నారాయణ జూనియర్ కాలేజీలో 98శాతం మార్కులతో ఇంటర్మీడియట్ విద్యను పూర్తి చేసింది.నారాయణ ఐఏఎస్ అకాడమీలో 90శాతం మార్కులతో కాలేజ్ టాపర్ గా డిగ్రీ పట్టా అందుకుంది.దూరవిద్య ద్వారా ఎంఏ సోషియాలజీ పూర్తి చేసిన నిఖిల యుజిసినెట్  వ్రాసి జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్  సాధించారు.తాజాగా వెలువడిన గ్రూప్ వన్ ఫలితాలలో స్టేట్ 92వ ర్యాంకు సాధించి డీపీఓ పోస్ట్  సాధించారు.ఆమె విజయం పట్ల గోవిందాపురం ఏ గ్రామ ప్రజలు కాంగ్రెస్ నాయకులు భాగం నాగేశ్వరరావు,భాగం పాపారావు భాగం నిఖిల డిపిఓ పోస్ట్ సాధించటం గోవిందాపురం ఏ గ్రామానికి గర్వకారణం అని అన్నారు.గ్రామస్తులు,మండల అధికారులు అభినందనలు తెలిపారు.

# మరొక ఉత్తమ జర్నలిస్టు అవార్డు అందుకున్న ప్రజా వాయిస్ సీఈవో మేనం శ్యామ్



మనస్సాక్షి గొంతుక/ విజయవాడ/హైదరాబాద్/క్రైమ్ బ్యూరో చీఫ్ రిపోర్టర్ పెల్లి మెల్లి సురేష్..డాక్టర్ ధనాశి ఉషారాణి సంకల్పంతో తెలుగు భాష కల్చర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రెండు తెలుగు రాష్ట్రాలలో విశేషమైన ఆయా రంగాలలో కృషి చేస్తున్న వారిని గుర్తించండి అవార్డులు ఇవ్వడం జరిగింది. ఆంధ్రప్రదేశ్లోని డాక్టర్లు లాయర్లు సినీ ప్రముఖులకు, సీనియర్ జర్నలిస్టులకు అవార్డులు ప్రధానం చేశారు.ఆంధ్రప్రదేశ్ తో పాటు తెలంగాణ రాష్ట్రంలో నలుగురు జర్నలిస్టులను గుర్తించి ఉత్తమ జర్నలిస్టు అవార్డులతో పాటు మెమొంటో కూడా అందజేశారు. ప్రజల కష్ట సుఖాలను దృష్టిలో ఉంచుకొని సమాజసేవపై ప్రేమ కురిపించే నలుగురు ఉత్తమ జర్నలిస్టులు ఎంపిక చేయడం జరిగింది అందులో ప్రజా వాయిస్ సీఈవో మేనం శ్యామ్ కి ఉత్తమ జర్నలిస్టు అవార్డుతోపాటు మెమొంటే కూడా ప్రధానం చేశారు. అదేవిధంగా జర్నలిజంలో ఒక లెజెండరీ అయినా ఆనం చిన్ని వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. బాపట్ల కృష్ణమోహన్ తో పాటు కరీంనగర్ కు చెందిన మరో జర్నలిస్టు కూడా అవార్డులు అందజేశారు. ఈ సందర్భంగా మేనం శ్యామ్ మాట్లాడుతూ ఒక జర్నలిస్ట్ కు కావాల్సింది గుర్తింపు అతి ముఖ్యమైనది ఇటువంటి ప్రోగ్రాం చేస్తూ జర్నలిస్టులను ఎంకరేజ్ చేస్తున్న డాక్టర్ ఉషారాణి గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు అదే విధంగా తిరుపతికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ సంపాదకీయులు ప్రసాద్ కి ధన్యవాదాలు తెలియజేశారు. జర్నలిజం అనేది డబ్బులు సంపాదించుకోవడానికి చాలామంది వస్తుంటారు కానీ పేద ప్రజల వైపున ఎన్ని కేసులు అయినా కొట్లాడి ముందుకు వెళ్తున్నాము ఇంతకుముందు తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో విజయవాడలో జరిగిన అతిపెద్ద కార్యక్రమంలో కూడా నాకు ఉత్తమ జర్నలిస్ట్ అవార్డు లభించడం ఇది రెండవ ఉత్తమ జర్నలిస్టు అవార్డు మళ్లీ అందులో విజయవాడలోనే లభించడం ఆ కనకదుర్గమ్మ సాక్షిగా కనకదుర్గమ్మ ఆశీస్సులతో మరింత ముందుకు వెళ్లి పేద ప్రజల వైపునే మా జర్నలిజం ఉంటది ప్రజా వాయిస్ ఉంటది, ఇంత గొప్ప అవకాశం ఇస్తున్న నా తెలంగాణ ప్రజలతోపాటు తెలుగు రాష్ట్రాల ప్రజలందరికీ ప్రత్యేక ధన్యవాదాలు అదేవిధంగా డాక్టర్ ఉషారాణి ఇంత పెద్ద ప్రోగ్రామ్స్ చేపట్టడం అందులో ఒక గవర్నమెంట్ ఎంప్లాయ్ అయ్యుండి కూడా చంద్రగిరి నియోజకవర్గం చిత్తూరు జిల్లాలో పుట్టిన ఉషారాణి పంచలంచలుగా ఎదుగుకుంటూ అందరికీ ప్రోత్సాహం కల్పించుకుంటూ ఇంకా ముందు వరుసలోకి వెళ్లాలని మనస్ఫూర్తిగా ప్రజా వాయిస్ కోరుకుంటుంది అని తెలియజేశారు

# కేసిరెడ్డిపల్లి గ్రామస్థుడికి రజతం

మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం. జనగామ జిల్లా బచ్చన్నపేటగుంటూరు జిల్లాలోని నాగార్జున విశ్వవిద్యాలయంలో ఈనెల 23 నుంచి 25 వరకు నిర్వహించిన 36వ సౌత్ జోన్ అథ్లెటి క్స్లో




బచ్చన్నపేట మండలంలోని కేసిరెడ్డిపల్లి గ్రామస్థుడు ఏబీవీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల(అటానమ స్)కు చెందిన బీఏ ప్రథమ సంవత్సరం చదువు తున్న జి.సునీల్ కుమార్ 18 ఏళ్ల షాట్పుట్ వి భాగంలో రజత పతకం సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా.కె. శ్రీనివాస్ తెలిపారు. ఈ సం దర్భంగా కేసిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన జితేందర్ రెడ్డి గ్రామస్థులు, కళాశాల ప్రిన్సిపాల్, ఫిజికల్ డైరెక్టర్ టి.కళ్యాణి, అధ్యాపక బృందం, బోధనేతర అభినందనలు తెలిపారు



## ఫుట్ బాల్ ఛాంపియన్ షిప్ ట్రోపికి వాస్విక్ ఫౌండేషన్ సహకారం


మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం జనగామ జిల్లా కేంద్రంలో సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ కాలేజ్ లో 69 ఎస్ జి ఎఫ్ రాష్ట్ర స్థాయి అండర్ 19 విభాగంలో ఫుట్ బాల్ ఛాంపియన్ షిప్ పోటీలను వాస్విక్ ఫౌండేషన్ వారి సహకారం తో నిర్వహించారు ఫైనల్ మ్యాచ్ ముగియడంతో విజేతలకు బహుమతులు అందించారు.అనంతరం వాస్విక్ ఫౌండేషన్ ప్రతినిధి మాట్లాడుతూ విజేతలందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ మీరు ఇలాగే ఉత్తమమైన ప్రతిభ కనబరుస్తూ దేశ స్థాయిలో ఆడాలని తెలిపారు అనంతరం క్రీడా నిర్వాహకులు ప్రిన్సిపల్ శ్రీనివాస్, పిడి కిషన్, వేణుమాధవ్ మాట్లాడుతూ ఫుట్ బాల్ ఛాంపియన్ షిప్ ట్రోఫీని విజయవంతంగా నిర్వహించడం జరిగింది దీనికి పూర్తిగా సహాయ సహకారాలు అందించి అలాగే ప్రతిరోజూ సుమారు 300 మంది క్రీడాకారులకి మూడు పూటల పౌష్టికాహారాన్ని మేము అడగగానే అందించిన వాస్విక్ ఫౌండేషన్ ఛైర్మెన్ నిడిగొండ నరేష్ కుమార్, వైస్ చైర్మన్ నూకల భాస్కర్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు.కార్యక్రమంలో వాస్విక్ ఫౌండేషన్ గౌరవ సలహాదారు దునుకు వేలాద్రి మరియు ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఆముదాల భూపాల్ రెడ్డి ఎన్ ఎం ఆర్ ఫంక్షన్ హాల్ రాం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## దుర్గమ్మ తల్లి ఆశీర్వాదం తీసుకున్న కాంగ్రెస్ నాయకులు

మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్మహాదేవపురం గ్రామంలో విజయదశమి సందర్భంగా ఏర్పాటుచేసిన దుర్గమ్మ తల్లి విగ్రహాన్ని సందర్శించి ఆశీర్వాదం తీసుకున్న మధిర మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సూరం శెట్టి కిషోర్,రంగస్థల కళాకారుల గౌరవాధ్యక్షులు పుతుంబాక శ్రీకృష్ణ,ప్రసాద్ పుతుంబాక,డా సుభాష్ మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ కర్నాటి రామారావు,మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు వంశీకృష్ణ, ఏఎంసీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్, సేవాదళ్ అధ్యక్షులు ఆదూరి శ్రీనివాసరావు,గ్రామ శాఖ అధ్యక్షులు మురళి గ్యరా,భట్టా రాజు,కళ్యాణ్,చెరుకూరి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.


## ఉప్పొంగిన మూసి పరివాహక ప్రాంతాలు జలమయం..



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక సెప్టెంబర్ 27 హైదరాబాద్ రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ఎగువ నుండి భారీ ఎత్తున నీరు వస్తూ ఉండడంతో మూసీ నది ఉధృతంగా ప్రవహిస్తుంది చాదర్ ఘాట్ లోని నది పరిస్థితినీ అధికారులు పరిశీలన చేసి ముంపు నిర్వాసితులను ముందస్తుగా తరలించారు. వాతావరణ పరిస్థితులకు అనుకూలంగా మూసి పరివాహ ప్రాంతాల వాసులను అనునిత్యం అధికారుల అప్రమత్తం చేస్తున్నారు. అవసరం ఉన్నవారికి ఆహార పదార్థాలు డ్రోన్ ద్వారా అందజేశారూ నిర్వాసితులు ఎంతవరకు ముంపునకు గురైంది ప్రభావం ఏ విధంగా ఉంది అనేది అధికారులు తెలుసుకున్నారు. ఎగువన కురుస్తున్న వర్షాలతో జంట జలాశయాలు నిండుకుండలా మారాయి. ఎప్పుడు లేనంతగా మహాత్మా గాంధీ బస్ స్టేషన్ వద్ద మూసి పెద్ద ఎత్తున ప్రవహిస్తుంది కేవలం 10 సీట్ల తేడాతో మెట్రో స్టేషన్ కింది నుంచి వరద ప్రవహించడం చూసిన వాహనదారులు ప్రజలు భయాందోళనకు గురయ్యారు. మరోవైపు మూసి మీద నిర్మించి ఉన్న చిన్న బ్రిడ్జిలు మునుగడంతో ప్రయాణికులు రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. పెద్ద ఎత్తున పలు ప్రాంతాలలో ట్రాఫిక్ గంటల తరబడి జామ్ అయింది. ఈ వరదలతో హైదరాబాదులో అనేక సమస్యలు తలెత్తాయి చాదర్ ఘాట్లో నది మీద నిర్మించిన బ్రిడ్జిలు పూర్తిగా మునిగిపోయాయి కోఠి నుంచి మలక్ పేట మలక్ పేట నుండి కోఠి కి రావాలంటే గంటల తరబడి వాహనదారులు నిరీక్షించాల్సిన సమయం ఏర్పడింది బ్రిడ్జిల మీద కనీసం భారీ వాహనాలు వెళ్లలేని పరిస్థితి నెలకొంది ట్రాఫిక్ పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు అయినా పరిస్థితి అదుపులోకి లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. మరో రెండు రోజులు భారీ వర్షాలు ఉన్న నేపథ్యంలో ప్రభుత్వ అధికారులు అప్రమత్తమయ్యారు.

## దూసుకొస్తున్న వాయుగుండం..

### ఈ ప్రాంతాల్లో నాన్‌స్టాప్ భారీ వర్షాలు



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక సెప్టెంబర్ 27 హైదరాబాద్ వాయుగుండం, ద్రోణి ప్రభావంతో శనివారం, ఆదివారం తెలంగాణలోని అన్ని జిల్లాలలో ఉరుములు, మెరుపులతో మోస్తారు నుండి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. తెలంగాణలోని హనుమకొండ, జనగాం, జోగుళాంబ గద్వాల, కామారెడ్డి, మహబూబాబాద్, మహబూబ్ నగర్, మెదక్, నాగర్ కర్నూల్, నారాయణపేట, నిజామాబాద్, నిర్మల్, సంగారెడ్డి, సిద్దిపేట, వికారాబాద్, వనపర్తి, వరంగల్, యాదాద్రి భువనగిరి జిల్లాలలో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది.. ఈ మేరకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది.ఆదిలాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, హైదరాబాద్, జగిత్యాల, జయశంకర్ భూపాలపల్లి, కరీంనగర్, ఖమ్మం, కొమరం భీమ్, మంచిర్యాల, మేడ్చల్ మల్కాజ్‌గిరి, ములుగు, నల్లగొండ, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల, సంగారెడ్డి, సూర్యాపేట జిల్లాలలో అక్కడక్కడ మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉంది.. ఈరోజు, రేపు తెలంగాణలోని అన్ని జిల్లాలలో ఉరుములు, మెరుపులతో గంటకు 40 నుండి 60 కిలోమీటర్ల మేర ఈదురుగాలులు వీచే అవకాశం ఉంది.

## పాశం నరసింహరావుని సన్మానించిన దేవాదాయ శాఖ మాజీ చైర్మన్





(మనసాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 27:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని రావిరాల గ్రామం జన్నగూడ శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి మత్స్యకారుల రాష్ట్ర సెక్రెటరీ నరసింహారావు రావడంతో ఆలయ కమిటీ మాజీ చైర్మన్ గోనెముని శివ శంకర ముదిరాజ్, ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ఘనంగా సన్మానించడం జరిగింది . ఈ యొక్క కార్యక్రమంలో డెవలప్మెంట్ కమిటీ మెంబర్స్ మాట్లాడుతూ నరసింహారావు పై ఆ దేవుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని మత్స్యకారుల పట్ల ప్రతి విషయంలో న్యాయం జరిగే విధంగా ఆ భగవంతుడు ఆశీస్సులు అందజేయాలని కోరారు అలాగే ఉన్నత పదవులకు సైతం వెళ్లాలని తెలియజేస్తూ ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పిట్టల శ్రీశైలం ఉప్పునూతల యాదయ్య పంతులు, మురళీకృష్ణ, శ్రీనివాసరావు, మునగని నవీన్, ఎరుకల సహదేవ్ లాలయ్య, తుల సురేష్ గౌడ్, కందికంటి బాబు, గొనెముని శ్రీకాంత్, దొండ శ్రీశైలం మరియు భక్తులు పాల్గొనడం జరిగింది




## మా ట్రాక్టర్లను ఆపేది ఎవరు..?

మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్బోనకల్ మండల పరిధిలో చొప్పకట్లపాలెం గ్రామంలోకి ఆంధ్ర నుండి వయా పెంట్యాలవారిగూడెం మీదుగా చెక్ పోస్ట్ దాటుకొని తెలంగాణలోకి ప్రవేశిస్తున్న అక్రమ ఇసుక ట్రాక్టర్లు.చోద్యం చూస్తున్న రెవిన్యూ,మైనింగ్,పోలీస్ అధికారులు బహిరంగంగానే తెలంగాణలోకి ట్రాక్టర్ల ద్వారా ఇసుక ప్రవేశం జరుగుతున్న.బోనకల్ మండల పరిధిలోని చొప్పకట్లపాలెం గుండా ప్రవేశిస్తున్న ఇసుక ట్రాక్టర్లు చెక్ పోస్ట్ పెట్టినప్పటికీ ఇసుక ప్రవేశం వెనక పలు పలువురు రాజకీయ నాయకులు అధికారుల హస్తం ఉందని అనుమానాలు వ్యక్తం చేస్తున్న స్థానికులు.మా ట్రాక్టర్లకు చెక్ పోస్ట్ మినహాయింపు ఉందంటున్న ఇసుక రవాణా అక్రమార్కులు ఇటి విషయంపై స్థానిక పోలీస్ అధికారులు మైనింగ్ అధికారులు రెవెన్యూ అధికారులు తగు చర్యలు తీసుకొని అక్రమ ఇసుక రవాణాను అరికట్టవలసిందిగా ప్రజలు కోరుతున్నారు.

# అభివృద్ధిని చూసి ఓటెయ్యండి...

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన కొమ్మూరి




మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం. జనగామ, గతచేర్యాల నియోజకవర్గాలలో అభివృద్ధి చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమని, డబ్బులు చూసి కాదు అభివృద్ధిని చూసి ఓటేయాలని జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి అన్నారు. బచ్చన్నపేట మండలంలోని శ్రీనివాస ఫంక్షన్ హాల్ లో బచ్చన్నపేట మండలంలో వివిధ గ్రామాల్లో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను జనగామ జిల్లా డీసీసీ అధ్యక్షులు కొమ్మూరీ ప్రతాపరెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో చెక్కులు అందించామని బచ్చన్నపేట మండలాన్ని గోదావరి జలాలతో అన్ని చెరువులు నింపామని ,కరువు ప్రాంతమైన బచ్చన్నపేట ను అభివృద్ధి పథంలో తీసుకుపోతున్నామని ప్రజలు అభివృద్ధిని చూసి రాబోయే రోజుల్లో ఓటు వేయాలని నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు ఎండి మసూద్, గుట్ట చైర్మన్ ఆముదాల మల్లారెడ్డి, జంగిటి విద్యనాథ్,నిడిగొండ శ్రీనివాస్, ఇజ్జగిరి రాములు, హరిబాబు, కోడూరి మహాత్మ చారి, పిన్నింటి నారాయణరెడ్డి, గణపురం నాగేష్, నిమ్మ కరుణాకర్ రెడ్డి, జ్యోతి భాస్కర్, ఇరుగు ప్రకాష్, పోతుల రాములు యాదవ్, అంబాల ఆగయ్యగౌడ్, కోక్కలకొండ బాబు, మహేందర్, కర్ణాకర్, జంగిలి స్వామి, మహిళా రాష్ట్ర కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు పిన్నింటి కావ్య బాపురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ




మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని శ్రీనివాస ఫంక్షన్ హాల్ లో జరిగిన కార్యక్రమంలో బండ నాగరం గ్రామానికి చెందిన బత్తిని నవ్య తండ్రి పేరు బత్తిని రాములు కుటుంబానికి డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి చేతుల మీదుగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందించారు, చెక్కు తీసుకున్న బత్తిని రాములు మాట్లాడుతూ నాకు ఈ సహకారాన్ని అందించిన కాంగ్రెస్ నాయకులు ఇజ్జగిరి రాములు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు అనంతరం కాంగ్రెస్ నాయకులు ఇజ్జగిరి రాములు మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ పార్టీ తరపున సహాయ సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నేడుకందుకూరుకి సీఎం రాక

(మనసాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 27:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం మీరా?న్ పేటలో ఫ్యూచర్ సిటిలో భూమిపూజ, శిలాఫలకం ఆవిష్కరణకు వస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఘన స్వాగతం పలికేందుకు కాంగ్రెస్ శ్రేణులు తరలి రావాలని విజ్ఞప్తి చేశారు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి. రేపు ముఖ్యమంత్రి పాల్గొనే స్థలాన్ని కాంగ్రెస్ నాయకులతో కలిసి పరిశీలించారు. మామిడిపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్నారు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారు సహా కాంగ్రెస్ నాయకులు.రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గాన్ని మహానగరం మార్చుతున్న రేవంత్ రెడ్డి  నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల ప్రజలకు ప్రతీ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని లక్ష్మారెడ్డి అన్నారు.







# ఎఫ్ సి. ఐ.ఎల్కలపల్లి గేట్ లో శ్రీ భవాని యూత్ ఆధ్వర్యంలో

మన// సాక్షి //గొంతుక//గోదావరిఖని// ఫెర్టిలైజర్ సిటీ.ఏరియా 22కొత్త డివిజన్ గేటు దుర్గ దేవి. నవరాత్రుల మండపం వద్ద గాజుల పూజ మరియు అభిషేకం కార్యక్రమం భక్తుల చేత పూజారి బ్రహ్మశ్రీ కర్నె అశోక్ శర్మ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొని భవాని యూత్ నిర్వాహకులు పాటు భవాని మాల ధారులు, అధిక సంఖ్యలో భక్తులు  పాల్గొనడం జరిగింది

# మాజీ డిఎస్పి నళిని నీ పరామర్శించిన ఈటెల రాజేందర్..




మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక సెప్టెంబర్ 27 హైదరాబాద్ బోయిన్ పల్లి లోని పతంజలి వెల్ నెస్ సెంటర్ లో చికిత్స పొందుతున్న మాజీ డిఎస్పి నళిని నీ బిజెపి ఎంపీ ఈటెల రాజేందర్ పరామర్శించారు. తెలంగాణ ఉద్యమ సమయంలో తన డిఎస్పీ ఉద్యోగానికి రాజీనామా చేసి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ప్రభుత్వంపై పోరాటం చేసిన నళిని ఆరోగ్యంపై ఆయన పతంజలి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అవసరమైన చికిత్స సదుపాయాలు కల్పించాలని అందుకు తను ఎంత ఖర్చు అయినా భరిస్తానని హామీ ఇచ్చారు. ఆమె కు మెరుగైన చికిత్స కోసం హరిద్వార్ కు పంపిస్తామని ఈటెల రాజేందర్ అన్నారు. ఆమె త్వరగా కోలుకోవాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్లు ఆయన తెలిపారు.

# శ్రీనిధి డిగ్రీ కళాశాల నందు బతుకమ్మ సంబరాలు



మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్మధిర పట్టణంలో గల శ్రీనిధి డిగ్రీ కళాశాలలో బతుకమ్మ వేడుకలు ఆహ్లాదకరంగా జరిగాయి. విద్యార్థినీ లు సాంప్రదాయ దుస్తులు ధరించి రంగురంగుల బతుకమ్మలతో పాల్గొనగా డిగ్రీ కళాశాల ప్రాగణం పూలతో సందడి చేసింది. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ అనిల్ కుమార్ నెహ్రూ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ సాంస్కృతిక వారసత్వానికి ప్రతీక అని,మహిళ ఆరాధన పండగగా దీని ప్రాధాన్యం అపారమని వివరించారు. ఈకార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రమేష్,డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ బుచ్చిబాబు,ఏవో సాంబ,అధ్యాపక సిబ్బంది మరియు విద్యార్థినులు ఉత్సాహంగా భాగస్వామ్యం కావడంతో వేడుకలు మరింత ప్రత్యేకత సంతరించుకున్నాయి.



# కొండలక్ష్మణ్ బాపూజీ విగ్రహ ఆవిష్కరణ

(మనసాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 27:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలో ఈరోజు ఆచార్య శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా మండల పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసినటువంటి కొండా లక్ష్మణ్ బాపూజీ గారి విగ్రహ ఆవిష్కరణ మహోత్సవంలో ముఖ్య అతిథులుగా రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ మాజీ శాసనసభ్యులు కేఎస్ రత్నం జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం పదవులను సైతం లెక్కచేయని త్యాగాధనుడు అతను ఒక్కడేనని, మలిదశ తెలంగాణ ఉద్యమ మార్గదర్శి, బడుగు బలహీన వర్గాల చైతన్యానికి ఆత్మ గౌరవానికి ప్రతీక బాపూజీ గారని కొనియాడారు. అనంతరం పద్మశాలి సంఘం కమిటీ సభ్యులు అతిథులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల పార్లమెంట్ కో కన్వీనర్ అనంతయ్య గౌడ్, మాజీ మండల్ ఎంపీపీ కుండే వెంకటేష్, జిల్లా దిశ కమిటీ సభ్యులు ప్రభాకర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ రాజు ముదిరాజ్, మండల్ మాజీ బీజేవైఎం అధ్యక్షులు వనంపల్లి శ్రవణ్, చింటూ, పద్మశాలి సంఘం సభ్యులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.



# తెలంగాణ పోరాట యోధుడి విగ్రహ ఆవిష్కరణలో..

## కేఎల్ఆర్%d% డిబిఆర్

( మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 27:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ మహేశ్వరం మండల కేంద్రంలో కేఎల్ఆర్ మాట్లాడుతూ...తెలంగాణ ప్రజల గొంతుకై నిలిచిన నిస్వార్థ నాయకుడు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా మహేశ్వరం మండల కేంద్రంలో కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించిన మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కిచ్చన్న లక్ష్మారెడ్డి,సీనియర్ నాయకుడు %d% టిపిసిసి మెంబర్ దేప భాస్కర్ రెడ్డి. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ:-నిరంకుశ నిజాం వ్యతిరేక ఉద్యమంలో,స్వాతంత్ర్యోద్యమంలో కీలక పాత్ర పోషించిన నేత కొండా లక్ష్మణ్ బాపూజీ,తెలంగాణ కోసం 1969లో మంత్రి పదవిని కూడా వదిలిన నిజమైన తెలంగాణ వాది,1969,2009%-%12 తెలంగాణ ఉద్యమాల్లో చురుకుగా పాల్గొన్న బాపూజీ,రాష్ట్ర చేనేత సహకార రంగానికి విశేష సేవలు అందించిన నాయకుడు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు,మండల నాయకులు,యూత్ కాంగ్రెస్,ఎన్ ఎస్ యు ఐ నాయకులు,మహిళా నాయకురాళ్లు తదితరులు పాల్గొన్నారు

# కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహాన్ని ఆవిష్కరించిన సబితా ఇంద్రారెడ్డి



(మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 27:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటుచేసిన నిరంకుశ నిజాం వ్యతిరేక తెలంగాణ పోరాట యోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహాన్ని ముఖ్యఅతిథిగా విచ్చేసిన గౌరవ మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యులు సబితా ఇంద్రారెడ్డి ఆవిష్కరించారు.. సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ :- నిరంకుశ నిజాం వ్యతిరేక, తెలంగాణ ఉద్యమ నాయకులలో ప్రముఖుడైన కొండా లక్ష్మణ్ బాపూజీ స్వాతంత్ర్యోద్యమంలోను పాల్గొన్నారు నిఖార్సయిన తెలంగాణ వాది. తెలంగాణ సాధనకోసం మంత్రి పదవిని కూడా తృణప్రాయంగా వదిలిలేసిన నిబద్ధత కలిగిన రాజకీయవేత్త రాష్ట్ర చేనేత సహకార రంగానికి కూడా ఎనలేని కృషిచేశారన్నారు..కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కర్రోళ్ల చంద్రయ్య, అంగోత్ రాజు నాయక్, వర్కల యాదగిరి గౌడ్, కర్నాటి మనోహర్, పోచారం సుధాకర్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, పోతర్ల అంబయ్య యాదవ్, మునగపాటి నవీన్, స్వర్ణగంటి ఆనందం, నిమ్మగూడెం సుధీర్ గౌడ్,మంత్రి రాజేష్, లచ్యా నాయక్, ఆదిల్ అలీ, కాడమోని ప్రభాకర్, కాకి కుమార్, దుడ్డు కృష్ణ యాదవ్, చెంద్రమౌళి, రవీనా, జొరల రమేష్, సంజయ్,కటికల మహేందర్,ఒగ్గు లింగం, వీరిబాబు,సిద్దు, శ్రీశైలం, రాజు, మహేష్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# శివాజీ యువజన మండలి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం




సెప్టెంబర్ 27మన సాక్షి గొంతుకఆత్మకూర్(ఎం)గ్రామ పంచాయతీ ఫంక్షన్ హాల్‌లో శివాజీ యువజన మండలి ఆధ్వర్యంలో,సంధ్య మల్టీ స్పెషాలిటీ,డెంటల్ హాస్పిటల్,భువనగిరి రాయల్ డయాగ్నోస్టిక్స్,బయోమేల్, గ్యామ్డ్,బోర్న్ వే వారి సహకారంతో ఈ రోజు మెగా ఉచిత సాధారణ అలాగే దంత వైద్య శిబిరం విజయవంతంగా నిర్వహించబడింది,కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి,బిఆర్ఎస్ మండల మండల అధ్యక్షులు బీసు చందర్ గౌడ్,బీజేపీ మండల అధ్యక్షులు గజరాజు కాశీనాథ్,తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్,తాజా మాజీ ఎంపీటీసీ యాస కవిత,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేశం,బీజేపీ గ్రామ శాఖ అద్యక్షులు లోడి వెంకటయ్య ,బండారీ సత్యనారాయణ,మురారీశెట్టి మల్లేశం పాల్గొని శిబిరాన్ని ప్రారంభించి,గ్రామీణ ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలను అభినందించారు,ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ గ్రామీణ ప్రజలు నిత్య జీవితంలో అనేక రకాల ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారు, ప్రభుత్వ ఆసుపత్రులు,ప్రైవేట్ ఆసుపత్రులు ఉన్నప్పటికీ అందరికీ సకాలంలో వైద్య సేవలు అందడం కష్టసాధ్యమవుతోంది,ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు ప్రజలకు ఎంతో మేలు చేస్తాయి,వైద్య సేవలను సమాజానికి చేరువ చేస్తున్న సంధ్య మల్టీ స్పెషాలిటీ మరియు డెంటల్ హాస్పిటల్తో పాటు సహకరిస్తున్న సంస్థలకు అభినందనలు తెలియజేస్తున్నాం,శిబిరంలో సుమారు 500 మంది రోగులకు ఉచిత వైద్య పరీక్షలు,రక్తపరీక్షలు నిర్వహించగా,అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు,ముఖ్యంగా దంత వైద్య విభాగంలో అనేక రోగులు లబ్ధి పొందారు,ఈ కార్యక్రమంలో వైద్యులు డా.సాయికిరణ్,డా.సుధీర్ రెడ్డి,హాస్పిటల్ మార్కెటింగ్ మేనేజర్ కర్తాల శ్రీనివాస్,బయోమెల్ ఎం.డి సిద్దులు,హాస్పిటల్ సిబ్బంది గంధమల్ల మధు,నరేష్,శిరీష,సౌమ్య, శృతి,గాయత్రి,రాజేష్ సేవలందించారు,గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున శిబిరానికి హాజరై వైద్య సేవలు పొందడం విశేషం,స్థానికులు ప్రశంసించి,ఇలాంటి సేవా కార్యక్రమాలు నిరంతరం జరగాలని కోరారు,ఈ కార్యక్రమంలో యువజన మండలి అధ్యక్షులు మజ్జిగ నరేశ్,ప్రధాన కార్యదర్శి తొండల అనిల్ కుమార్ సభ్యులు దిగోజు శ్రీనివాస చారి, ఎండీ అజీమ్,తదితరులు పాల్గొన్నారు



## కొండా లక్ష్మణ్ జయంతి సందర్భంగా నివాళులర్పించిన బీర్ల ఐలయ్య

సెప్టెంబర్27మన సాక్షి గొంతుకఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని పద్మశాలి సంఘ భవనంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా వారి చిత్ర పటానికి ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పూలమాల వేసి నివాళులు అర్పించారు,ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మాట్లాడుతూ బీసీ బిడ్డల అభ్యుదయానికి పాటుపడిన గొప్ప వ్యక్తి ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అని అన్నారు,మాజీ మంత్రిగా చేనేత రంగ అభివృద్ధికి విశేష కృషి చేశారని అన్నారు,ప్రజా పాలన ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించి బీసీలకు పెద్ద పీట వేసిన ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు,బీసీలకు రిజర్వేషన్లు ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా వారికి ధన్యవాదాలు తెలిపారు, కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను మనం కొనసాగించాలని కోరారు,ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు తౌర్ర విష్ణు,కాంగ్రెస్ మండల అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి,మాజీ జడ్పీటీసీ సభ్యులు కోడిత్యాల నరేందర్ గుప్తా,మాజీ సర్పంచ్ జెన్నాయికోడే నగేష్,పద్మశాలి సంఘం గౌరవ అధ్యక్షులు రచ్చ గోవర్ధన్, ఉపాధ్యక్షులు గర్దాస్ లింగయ్య,ప్రధాన కార్యదర్శి ఎలగందుల శ్రీనివాస్,మల్లయ్య, వెంకటేశం,పురుషోత్తం, యాదగిరి,నర్సింహ తదితరులు పాల్గొన్నారు,



## మృతి చెందిన కుటుంబ సభ్యులను పరామర్శించిన సునీత మహేందర్ రెడ్డి

సెప్టెంబర్ 27మన సాక్షి గొంతుకఆత్మకూరు(ఎం)మండలం,పల్లెపహాడ్ గ్రామంలో పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ప్రభుత్వ విప్,ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి,బిఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ మచ్చ నాగేష్ తండ్రి మచ్చ వెంకటయ్య ఇటీవల అనారోగ్య కారణంగా మరణించారు,వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళు ర్పచారు, అలాగే పోకల మల్లమ్మ అనారోగ్య కారణంగా మరణించగ వారి కుటుంబాన్నిపరామర్శింరు,ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ గ్రామ శాఖ అధ్యక్షులు కాలే మల్లేష్,మండల ప్రధాన కార్యదర్శి గజ్జెల్లి శంకరయ్య,గ్రామ సెక్రెటరీ జనరల్ కొత్తపెల్లి పెంటయ్య,మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు మిర్యాల బీరయ్య,సీనియర్ నాయకులు ఆలంశెట్టి పరశురాములు,లక్కర్సు సత్యనారాయణ,ఆకుల వెంకయ్య,మాజీ వార్డ్ నెంబర్ గజ్జెల్లి పరశురాములు, బిఆర్ఎస్వి మండల సెక్రెటరీ జనరల్ గజ్జెల్లి మహేష్,ముత్తినేని కుమార్,గజ్జెల్లి యాదగిరి,కాలే సురేష్,బోడపట్ల నరేందర్ రెడ్డి,సుబ్బురు శీను,బిస్ రాములు,పంజాల రవి,గజ్జెల్లి నరసయ్య,గజ్జెల్లి ఎల్లయ్య,గజ్జెల్లి స్వామి,ముత్తినేని మల్లయ్య,తదితరులు పాల్గొన్నారు,



## ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే బిర్ల ఐలయ్య

ఆత్మకూరు(ఎం)మండలం పల్లె పహాడ్ గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం కు విచ్చేసిన ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య కి ఘనంగా,డప్పు చప్పుళ్ల ,కోలాటాల మధ్య స్వాగతం పలికారు,అనంతరం రిబ్బన్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు,గృహ ప్రవేశం చేసి, ఇంట్లో ప్రత్యేక పూజలు చేసి,పాలు పొంగించారు, ఇచ్చిన మాట ప్రకారం పట్టు బట్టలతో పాటు యటాను కూడా ఆ కుటుంబానికి అందజేశారు,ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి,తాజా మాజీ ఎంపీపీ తండ మంగమ్మ,తాజా మాజీ జడ్పీటీసీ నరేందర్ గుప్తా,తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్,పల్లెపాడు కాంగ్రెస్,నాయకులు గ్రామ శాఖ అధ్యక్షుడు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు




## చేనేత సహకార సంఘం ఆధ్వర్యంలో కొండ లక్ష్మణ్ బాపూజీకి నివాళులు

సెప్టెంబర్27మన సాక్షి గొంతుకఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల గ్రామంలో చేనేత సహకార సంఘం ఆధ్వర్యంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు,ఈ సందర్భంగా చేనేత నాయకులు మాట్లాడుతూ చేనేత రంగం అభివృద్ధికి ఎనలేని కృషి చేసిన మహోన్నత వ్యక్తి కొండా లక్ష్మణ్ బాపూజీ అని అన్నారు,ఆయన జీవితం మొత్తం ఉద్యమాలు, పోరాటాలతోనే గడిచిపోయిందని శాసన సభ్యులుగా,మాజీ మంత్రిగా, డిప్యూటీ స్పీకర్ గా ప్రజలకు వారి సేవలను అందించారు, ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో కొండా లక్ష్మణ్ బాపూజీ పాత్ర కీలకమని అన్నారు,ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి కోల మచ్చేందర్,గ్రామ పంచాయతీ కారోబార్ నోముల స్వామి గౌడ్,చేనేత సహకార సంఘం అధ్యక్షులు ఏలూరి సుదర్శన్,చేనేత సంఘం ఉపాధ్యక్షులు సాయిని అశోక్,చేనేత సంఘం డైరెక్టర్లు గుర్రం వాసుదేవ్,రాపోలు స్వామి,చేనేత నాయకులు ఏలే విశ్వనాథం, పొడుగు వెంకటేష్,ఏలూరి వెంకటేష్,గుర్రం మల్లేష్,గుర్రం సురేష్ ,గుర్రం నవీన్, పొడుగు సత్యనారాయణ, గ్రామ ప్రజలు,గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు,



## కొండ లక్ష్మణ్ బాబూజీ కి నివాళులు అర్పించిన తహశీల్దార్ లావణ్య

సెప్టెంబర్27మన సాక్షి గొంతుకఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ లావణ్య వారి ఇబ్బంది తో కలిసి ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు,ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ సఫియోద్దీన్,ఆర్ ఐ మల్లిఖార్జున్ రావు,ఏఆర్ఐ వెంకటేశ్వర్లు,సర్వేయర్ సప్న, జూనియర్ అసిస్టెంట్లు రవీంద్ర చారి,నవనీత,రవి,సంజీవ,రికార్డ్స్ అసిస్టెంట్స్ స్వప్న, అనిత,శైలు,చైన్మెన్ బాబు,టైపిస్టు కంప్యూటర్ ఆపరేటర్ రమేష్,జిపిఓలు సత్యనారాయణ,వీరయ్య,శ్రీనివాస్ చారి,యాదయ్య, రాజయ్య,నరసింహ,వీరాచారి, ఓఎస్లు బాలనర్సయ్య, సబ్యుద్దీన్,మధుసూదన్,మల్లయ్య తదితరులు పాల్గొన్నారు,



## నూతన వధూవరులను ఆశీర్వదించిన ప్రముఖులు

సెప్టెంబర్27మన సాక్షి గొంతుకఆత్మకూర్(ఎం)కేంద్రంలోని వైబిఆర్ ఫంక్షన్ హాల్ లో భారతీయ జనతా పార్టీ యువమోర్చా మండల నాయకులు జట్ట కిరణ్ దివ్య పెళ్లికి హాజరైన భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు గజరాజు కాశీనాథ్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్,బిఆర్ఎస్ జిల్లా నాయకులు కోరే బిక్షపతి,బీజేవైఎం యువమోర్చా జిల్లా నాయకులు మజ్జిగ నరేష్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు,

## కొండా లక్ష్మణ్ బాపూజీ జన్మదిన వేడుకలు



(మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 27:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని పెద్దపులి నాగారం గ్రామంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది తెలంగాణ ఉద్యమకారుడు సంఘసంస్కర్త స్వతంత్ర సమరయోధుడు బలహీన వర్గాల సంక్షేమం కోసం పాటుపడిన వ్యక్తి విద్య వేత రాజకీయ చానికుడు మాజీ మంత్రి శ్రీ ఆచార్యకొండ లక్ష్మణ్ బాపూజీ 110వ జయంతి సందర్భంగా మహనీయునికి సంఘం తరపున నివాళులర్పించారు ఈ యొక్క కార్యక్రమంలో ముఖ్య వ్యక్తులు పద్మశాలి సంఘం అధ్యక్షులు చెన్న సంజీవ నేత, ఉపాధ్యక్షులు పల్నాటి అశోక్ నేత, చెన్న సంతోష్ కుమార్ నేత, ప్రధాన కార్యదర్శి దాస శ్రీనివాస్ నేత, సంయుక్త కార్యదర్శి చెన్నా శ్రీను నేత, కోశాధికారి దాస శ్రీశైలం నేత, కార్యనిర్వాహక సభ్యులు చెన్న హరినాథ్ నేత, పల్నాటి నరేష్ నేత, దాస శ్రీహరి నేత, సిరిపురం మహేష్ నేత, తదితరులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొని నివాళులర్పించడం జరిగింది

## ప్రతి ఉద్యోగికి బదిలీ సహజం:ఏపీఎం యేసయ్య



మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడు:ప్రతి ఉద్యోగికి బదిలీ సహజమని ఇందిరా క్రాంతి పథకం అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ యేసయ్య అన్నారు.శనివారం మండల కేంద్రంలోని ఇందిరా క్రాంతి పథకం కార్యాలయంలో గత పది సంవత్సరాల నుండి విధులు నిర్వహిస్తున్న కమ్యూనిటీ కోఆర్డినేటర్స్ బైరెడ్డి రాజేశ్వరి, తాటి శేఖర్ బదిలీపై ఇతర మండలాలకు వెళ్లడంతో తోటి సిబ్బంది వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించినారు..ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ కోఆర్డినేటర్స్ అంజయ్య,బి అంజయ్య, సక్కుబాయి,కిరణ్,అకౌంటెంట్ పద్మ,కంప్యూటర్ సంధ్య,వివోఏలసంఘంఅధ్యక్షురాలుసల్వాది సైదమ్మ,యాదయ్య,విష్ణు,శంకర్,అశోక్,నాగమణి, విమల,అరుణ,ప్రశాంతి,యాదమ్మ,సునీత,పుష్ప, పిఓఏలు మహిళా సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గజ్జెల చెన్నారెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్సీ ఎం.సీ కోటిరెడ్డి



మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడు:గుర్రంపోడు మండల బీఆర్ఎస్ మాజీ అధ్యక్షులు గజ్జెల చెన్నారెడ్డి ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందిన తర్వాత హైదరాబాదులోని తన స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్న విషయాన్ని తెలుసుకున్న ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎం.సీ కోటిరెడ్డి శనివారం హైదరాబాదులోని గజ్జెల చెన్నారెడ్డి నివాసానికి వెళ్లి ఆయనను పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి, బీఆర్ఎస్ గుర్రంపోడు మండల బీసీ సెల్ అధ్యక్షులు మల్లోజు నాగార్జునా చారి ఉన్నారు.

# నిరుపేదలకు అండగా నిలుస్తున్న పోతుల రాములు యాదవ్

మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం,పోచన్నపేట గ్రామంలో, గత కొన్ని సంవత్సరాలుగా నిరుపేద కుటుంబాలకు,మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయాలు అందిస్తూ అండగా నిలుస్తున్న సామాజికవేత్త ,కాంగ్రెస్ పార్టీ నాయకుడు పోతుల రాములు యాదవ్ మరో నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు.తలారి గోపయ్య 80 సంవత్సరాలు అనారోగ్యంతో మృతి చెందడంతో ఆ కుటుంబాన్ని పరామర్శించి, నేనున్నానని మనోధైర్యాన్ని నింపి ఆర్థిక సహాయం గా 5000 రూపాయలు అందించారు. రానున్న రోజుల్లో ఆ కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు, తలారి నర్సింలు కొడుకు, మనుమడు సాయి నర్మెట్ట బాలరాజు, శ్రీపతి అనిల్ కుమార్ నీళ్ల పాపయ్య, కోక్కల కొండ లింగయ్య, కోక్కలకొండ సిద్దయ్య, బుడిగ రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.



## పిడుగుపాటుకు పాడిగేదె మృతి



మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం,జనగామ జిల్లా, బచ్చన్నపేట మండలం సదాశివపేట రోడ్డుకు రైతు చిట్టి రామచంద్ర రెడ్డి వ్యవసాయ పొలం వద్ద కట్టేసి ఉన్న పాడిగేదపై పిడుగు పడడంతో గేదె అక్కడికక్కడే మృతి చెందింది. రాత్రి కట్టేసి ఉన్న గేదె ప్రొద్దున చూసేసరికి మృతి చెందడంతో రైతు కన్నీటిపర్యం అయ్యాడు. సుడితో ఉన్న పాడి గేదే మృతి చెందడంతో రైతుకు సుమారు లక్ష ఇరవై వేల రూపాయల భారీ నష్టం వాటిలిందని ప్రభుత్వం,దాతలు ఆదుకోవాలని రైతు చిట్టి రామచంద్ర రెడ్డి వేడుకున్నారు.



## ఏటిసి సెంటర్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్ ఠాగూర్

మన// సాక్షి// గొంతుక//గోదావరిఖని//రామగుండంలో అత్యాధునిక సాంకేతిక సదుపాయాలతో కూడిన అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ప్రారంభించిన ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్ ఠాకూర్ విద్యార్థుల అభివృద్ధి కోసం ఆధునిక సాంకేతికతను అందించడమే తమ లక్ష్యమని ఎమ్మెల్యే తెలిపారు50కోట్ల వ్యాయంతో ఈ ఏటీసీ సెంటర్ ని ప్రారంభించామనిఈ సెంటర్ ద్వారా స్థానిక యువతకు నూతన అవకాశాలు లభిస్తాయని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారుప్రత్యేకంగా ఐటీ, స్కిల్ డెవలప్మెంట్, రోబోటిక్స్ వంటి రంగాల్లో శిక్షణ ఇవ్వనున్నట్లు అధికారులు వెల్లడించారు.ఈ సెంటర్ రామగుండం ప్రాంతానికి మైలురాయిగా నిలుస్తుందని ఎమ్మెల్యే అభిప్రాయపడ్డారు. యువతకు ఉపాధి అవకాశాలు పెంచడానికి ఈ కేంద్రం ఉపయోగపడనుందనీ తెలిపారు.ప్రారంభం సందర్భంగా విద్యార్థులు, స్థానికులు ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కృతజ్ఞతలు తెలిపారు.తాజా సాంకేతిక పరిజ్ఞానం అందరికీ చేరేలా చర్యలు తీసుకుంటామని అధికారులు చెప్పారు.రామగుండంలో అభివృద్ధి దిశగా మరో అడుగుగా ఈ అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ నిలవనుందన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ కార్పొరేటర్లు వివిధ విభాగాల అధ్యక్షులు తదితరులు ఉన్నారు

# జర్నలిస్టుల హక్కుల సాధనే లక్ష్యంగా టీడబ్ల్యూజేఎఫ్ ఉద్యమాలు

విజయవంతంగా ముగిసిన టీడబ్ల్యూజేఎఫ్ రంగారెడ్డి జిల్లా 3వ మహాసభలు

జర్నలిస్టుల సమస్యలపై చర్చలు భవిష్యత్ కార్యచరణపై పలు తీర్మానాలు

రాష్ట్ర నాయకత్వం పర్యవేక్షణలో నూతన కమిటీ ఎన్నిక 45 మంది సభ్యులతో కొత్త కమిటీ

జిల్లా అధ్యక్షులుగా శేరిబాయి గణేష్, కార్యదర్శిగా మైల సైదులు, కోశాధికారిగా వడ్ల శ్రీనివాసచారి ఏకగ్రీవంగా ఎన్నిక







షాద్ నగర్. సెప్టెంబర్ 27(మన సాక్షి గొంతుక)రంగారెడ్డి జిల్లా టీడబ్ల్యూజేఎఫ్ 3వ మహాసభలు శుక్రవారం మహేశ్వరం నియోజకవర్గంలోని కందుకూరు శుభం గార్డెన్‌లో విజయవంతంగా జరిగాయి. ఈ మహాసభలో సుమారు 500 మంది జర్నలిస్టు ప్రతినిధులు పాల్గొన్నారు. రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య, రాష్ట్ర కార్యదర్శి బసవపున్నయ్య పర్యవేక్షణలో సమావేశం జరిగింది.ఈ సందర్భంగా జర్నలిస్టుల సమస్యలపై విస్తృత చర్చలు జరిగి పలు ముఖ్య తీర్మానాలు ఆమోదించారు. వాటిలో ప్రభుత్వ ఉద్యోగులకు లభిస్తున్నట్లే జర్నలిస్టులకు కూడా ప్రైవేటు, కార్పొరేట్ ఆస్పత్రుల్లో ఉచిత వైద్య సేవలు కల్పించాలి. జర్నలిస్టుల పిల్లలకు ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లో ప్రత్యేక కోటా కేటాయించాలి, ఫీజులో 50 శాతం రాయితీ ఇవ్వాలి. జర్నలిస్టుల రక్షణ చట్టాన్ని ప్రభుత్వం తక్షణం తీసుకురావాలి. అర్హత కలిగిన ప్రతీ జర్నలిస్టుకూ అక్రిడిటేషన్ కార్డులు అందించాలి.జిల్లా నూతన కమిటీ :ఈ మహాసభలో 45 మందితో కొత్త జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. ఎన్నికలను ఎలక్షన్ అధికారి సీనియర్ జర్నలిస్టు మోహన్‌రెడ్డి పర్యవేక్షించారు.జిల్లా పదవులు :అధ్యక్షులు : శేరిబాయి గణేష్కార్యదర్శి : మైల సైదులుకోశాధికారి : వడ్ల శ్రీనివాసచారిఉపాధ్యక్షులు : నోముల శ్రీశ్కెలం, సిర్పవాడ చంద్రశేఖర్, మణికుమార్, వేణుగోపాల్, సుదర్శన్, రాందాస్, రాజు, శ్రీనివాస్.సహాయ కార్యదర్శులు : చిలువేరు సురేష్, వెంకటేష్, రాఘవేందర్‌గౌడ్, మన్సూర్ అలీఖాన్, ప్రభాకర్, శ్రీనివాస్, సత్యనారాయణ.రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు : చిలువేరు సురేష్, ఖాజాపాషా, శ్రీనివాస్, అనంద్, అంజనేయులు, రఘుపతి, ఆశోక్‌గౌడ్, రమేష్.జాతీయ కౌన్సిల్ సభ్యులు : దేవేందర్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.జిల్లా కొత్తగా ఎన్నికైన అధ్యక్షులు శేరిబాయి గణేష్, కార్యదర్శి మైల సైదులు మాట్లాడుతూ %-% "జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే మా మొదటి కర్తవ్యం. రాష్ట్ర నాయకత్వం ఇచ్చిన బాధ్యతను నిజాయితీగా నిర్వర్తిస్తాము" అని హామీ ఇచ్చారు.

## బీఎస్పీ పార్టీ రాష్ట్ర నూతన అధ్యక్షులు ఇబ్రహీం
# శేఖర్ కు అభినందన సభ



మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం: ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ లోని భారత్ గార్డెన్ లో బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులుగా నూతనంగా ఎన్నికైన ఇబ్రహీం శేఖర్ అభినందనసభ కార్యక్రమానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు పార్టీ అభిమానులు పాల్గొని ఈ అభినందన సభను విజయవంతం చేయాలని ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మచ్చ మహేందర్ కోరారు.



## ఐసిడిఎస్ వడ్లకొండ సెక్టార్
# ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు

మన సాక్షి గొంతుక న్యూస్/జనగామ రూరల్: మండలంలోని వడ్లకొండ గ్రామంలో ఐసిడిఎస్ వడ్లకొండ షామీర్పేట్ సెక్టర్ల ఆధ్వర్యంలో అంగన్వాడి టీచర్లు బతుకమ్మ సంబరాలను జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్లు స్వయంగా పూలను సేకరించి బతుకమ్మను పేర్చి పండగ సాంప్రదాయాలను గుర్తు చేసుకున్నారు. ఐసీడీఎస్ సూపర్వైజర్ వసంత పాల్గొని బతుకమ్మ వేడుకలను విజయవంతం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బతుకమ్మ పండుగ అనేది మన తెలుగు ప్రజల్లో ఒక గొప్ప వెలుగులు నింపే పండగ,సబ్బండ వర్గాల ప్రజలు ఐక్యంగా జరుపుకునే పండగ బతుకమ్మ అని కొనియాడారు. పండుగ సాంప్రదాయాలను భవిష్యత్ తరాలు గౌరవించాలంటే ఎప్పుడు మహిళలు పండుగ జరుపుకుంటూ ఐక్యతను చాటాలన్నారు. ఆటపాటలతో కళా ప్రదర్శన నృత్యాలను అంగన్వాడీ టీచర్లు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు దడిగే పద్మ,యాకలక్ష్మి,శారద, రాజేశ్వరి,లక్ష్మి,ఎల్లమ్మ, యాదలక్ష్మి,అనంతలక్ష్మి తదితర అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.



## తెలంగాణ వసతి గృహ అధికారుల
# ఫోరమ్ ఎన్నికలు

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ: జిల్లా జెఎసి చైర్మన్ మరియు టిఎన్జీఓఎస్ యూనియన్ అధ్యక్షులు ఖాజా షరీఫ్ ఆధ్వర్యంలో యూనియన్ జనగాం జిల్లా కార్యాలయం లో తెలంగాణ వసతి గృహ అధికారుల ఫోరమ్ ఎన్నికలు జరిగినవి. ఈ ఎన్నికకు ఎన్జీఓఎస్ ఉపాధ్యక్షులుసంపత్ కుమార్ ఎన్నికల అధికారిగా వ్యవహరించి జిల్లా ఫోరం అధ్యక్షులుగా చింత రాంనర్సయ్య,కార్యదర్శిగా జి.మల్లు,కోశాధికారి గా యండి మొయిన్ ని, అసోసియేట్ ప్రెసిడెంట్ గా దేవేందర్ ను,ఉపాధ్యక్షులుగా యాకయ్య,అనిల్,తిరుమల, జాయింట్ సెక్రెటరీగా,సృజన,అనిత,నిర్మల,ఆర్గనైజింగ్ సెక్రటరీగా మహేందర్,పబ్లిసిటీ సెక్రటరీగా వెంకటేష్,ఇసి మెంబర్స్ సంజీవ,మదర్, ప్రమీల,రాంప్రసాద్,పూర్ణచందర్ లను యూనానిమస్ గా ఎన్నిక చేసినారు. అనంతరం ఖాజా షరీఫ్ మాట్లాడుచు ముందుగా ఎన్నిక అయినా వారికి శుభాకాంక్షలు తెలియజేస్తూ,ముందుగా జిల్లాలో మీ వంతుగా విధిని సక్రమంగా నిర్వహించి అనంతరం హక్కుల కోసం పోరాటం చేయాలని అందురు కలసి ఐకమత్యం తో పని చేయాలని సంఘం ఏ పిలుపు ఇచ్చిన పని చేయాలని తెలియజేశారు. జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ మాట్లాడుతూ సంఘానికి ప్రతి ఒక్కరు తమ వంతు పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో టీఎన్జీఓఎస్ యూనియన్ జనగాం జిల్లా కార్యదర్శి పెండెల శ్రీనివాస్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రభాకర్,కోశాధికారి హఫీజ్,ఆర్గనైజింగ్ సెక్రటరీ నాగార్జున మరియు జిల్లా వార్డెన్ లు పాల్గొన్నారు.



# ఆర్ఎస్ఎస్ శతాబ్ది దసరా ఉత్సవం నిర్వహణ

మన సాక్షి గొంతుక న్యూస్/లింఘాల ఘనపురం: మండల కేంద్రంలోని కురుమ భవన్లో ఆర్ఎస్ఎస్ శతాబ్ది దసరా ఉత్సవం నిర్వహించడం జరిగింది. దుర్గామాత పటానికి పూలమాలవేసి ఆయుధ పూజ చేసి కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. కార్యక్రమ ముఖ్య వక్తగా ఆర్ఎస్ఎస్ జిల్లా సహకార్యవాహ దొంతుల శేఖర్ పాల్గొని ప్రసంగించారు. వ్యక్తి నిర్మాణమే ధ్యేయంగా సంఘము పనిచేస్తుంది. శారీరకంగా మానసికంగా దృఢత్వం . జాతీయ భావము,సమర్పణ భావము.,దేశభక్తి గల వ్యక్తులను నిర్మాణం చేయడం సంఘ శాఖల ద్వారా100 సంవత్సరాలుగా చేస్తుంది. వెయ్యి సంవత్సరాల విదేశీ పాలన ద్వారా బానిస భావజాలంతో మన యొక్క అస్తిత్వమే మర్చిపోయిన సమాజాన్ని,హిందువునని చెప్పుకోవడానికే అవమానకరంగా భావించే స్థితి నుండి నేడు నేను హిందువును అని గర్వంగా చెప్పుకునే స్థాయికి రావడం సంఘం నిరంతరం పనిచేయడం వలన జరిగింది. మన అస్తిత్వాన్ని మన యొక్క పరంపరను తెలియజేస్తూ బలమైన సమాజంగా తయారు చేస్తూ దేశాన్ని పరమ వైభవ స్థితికి తీసుకువెళ్లడానికి సంఘం నిరంతరం పనిచేస్తుంది. దీనికోసం ఎంతోమంది వారి జీవితాన్ని త్యాగం చేశారు. సంఘ శాఖలో నిర్మాణమైన అనేకమంది స్వయం సేవకులు. సేవారంగంలో విద్యారంగంలో. కార్మిక కర్షక రంగాలలో,దేశ నిర్మాణం కోసం నిరంతరం పనిచేస్తున్నారు. సంఘ వంద సంవత్సరాల సందర్భంగా పంచ పరివర్తన ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లి ప్రజల్లో చైతన్యం తేవాలని,ప్రకృతితో మమేకమై జీవించి పర్యావరణాన్ని రక్షించాలన్నారు. మనదైన విలువలతో కూడిన కుటుంబ వ్యవస్థను జీవన విలువల తెలియజేయడం,సామాజిక సమరసతను,స్వదేశీ భావజాలాన్ని,పౌర విధులు అందరూ పాటించే విధంగా చైతన్యవంతమైన సమాజాన్ని తయారు చేయడం కోసం ప్రతి ఇంటికి వెళ్లి కలిసే కార్యక్రమాన్ని చేయబోతుందన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ కార్యకర్తలు గుగ్గిళ్ళ మహేష్,చంద్రశేఖర్ జి,ఎర్ర గోకుల మధు చౌదరపల్లి సతీష్,దూసరి విజయ్ కుమార్,ఏదునూరి నాగరాజు,జుట్టు యాకయ్య, హరీష్ తదితరులు పాల్గొన్నార.



# కోర్టులో ఘనంగా బతుకమ్మ ఉత్సవాలు

మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం: దసరా నవరాత్రులలో భాగంగా తెలంగాణ బతుకమ్మ పండుగను ఇబ్రహీంపట్నం జిల్లా కోర్టు సముదాయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి శంకర శ్రీదేవి, అదనపు సీనియర్ సివిల్ జడ్జి రీటా లాల్చంద్, జ్యోతి వెలిగించి, కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బతుకమ్మ పండుగ గొప్పదనం సాంప్రదాయాలకు, సంస్కృతికి నిర్వచనం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్స్ సివిల్ జడ్జి యశ్వంత్ సింగ్ , అదనపు జూనియర్ సివిల్ జడ్జ్ హిమబిందు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు ముద్దం వెంకటేశం, ప్రధాన కార్యదర్శి అరిగె శ్రీనివాస్ కుమార్ , ఉపాధ్యక్షులు భాస్కర్, సహాయ కార్యదర్శి కృష్ణ , ట్రెజరర్ సాయికుమార్, ఎగ్జిక్యూటివ్ నెంబర్స్ ,కే. మల్లేష్, రామకృష్ణ, సీనియర్ న్యాయవాదులు అంజన్ రెడ్డి, జేపీ మహేందర్, బిక్షపతి , శ్రీనాథ్ రెడ్డి, రమేష్, శ్రీమతి సుష్మ, జక్కుల జగన్, శివకుమార్ ,కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# మెడికల్ సీట్లు సాధించిన విద్యార్థులకు అభినందన



మన సాక్షి గొంతుక న్యూస్/జనగామ టౌన్: పట్టణానికి చెందిన మల్లిగారి రాజు చంద్రకళ దంపతుల కుమార్తె సాహిత,ఇలిటమ్ రవి సుమలత దంపతుల కుమారుడు సుశాంత్ లు ఏంబిబిఎస్ సీట్లు సంపాదించిన సందర్భంగా జీవన్ గ్రీన్ హోప్ సొసైటీ చైర్మన్ దూసరి ధనలక్ష్మి శ్రీకాంత్ ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేయడం జరిగింది..మరియు కన్నరపు రజిత నర్సయ్య దంపతుల కుమార్తె రిషిక అందుబాటులో లేని సందర్భంగా ఫోన్లో మాట్లాడి శుభాకాంక్షలు తెలియజేస్తూ,ఈ సందర్భంగా దూసరి ధనలక్ష్మీ శ్రీకాంత్ మాట్లాడుతూ పిల్లలను కష్టపడి చదివించి మంచి మార్గంలో తీర్చిదిద్దిన తల్లితండ్రులకు అభినందనలు తెలియజేస్తూ మిగతా యువత వీరిని ఆదర్శంగా తీసుకొని వివిధ రంగాల్లో రాణించాలని కోరారు.

# దుర్గా దేవాలయంలో దుర్గాష్టమి మహోత్సవం



మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ: జిల్లాలోని విజయదుర్గామాత దేవాలయంలో దుర్గావాహిని,మాతృశక్తి ఆధ్వర్యంలో దుర్గాష్టమి మహోత్సవం నిర్వహించడం జరిగింది. 10 మంది దుర్గవాహినిలు,5 గురు మాతృశక్తిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయుధ పూజ, దుర్గామాత భజన,మహా నక్షత్ర హారతి నిర్వహించగా... కార్యక్రమంలో జనగామ జిల్లా దుర్గావాహిని సంయోజిక మాట్లాడుతూ...దుర్గాష్టమి గురించి తెలియజేస్తూ.. మన హిందూ సనాతన ధర్మాన్ని ఎలా కాపాడుకోవాలో వివరిస్తూ స్త్రీ అంటే అబల కాదు సబల అని.. యువతులకి ఏదైనా ఆపద వస్తే భయపడకుండా మహాకాళి లా ధైర్యంగా ఎదుర్కోవాలని,లవ్ జిహాద్ లాంటి ప్రలోభాలకు లొంగకుండా మతమార్పిడీలకు పాల్పడకుండా ఉండాలని,తనలో ఉన్న దుర్గని మేల్కోల్పాలని సూచన ఇచ్చారు. ఈ ఉత్సవంలో జనగాం,ములుగు జిల్లా మాతృశక్తి సంయోజిక బొల్లు మణి ,జనగాం జిల్లా దుర్గావాహిని సంయోజిక బొల్లు ఝాన్సీ రాణి,జనగామ పట్టణ బీజేపీ మహిళా కార్యకర్త నీరజ ,పిట్టల శృతి, యక్ష,సాయి వైష్ణవి, భవానీలు,జనగాం జిల్లా బీజేపీ పట్టణ అధ్యక్షుడు అనిల్,విజయదుర్గామాత ఆలయ కమిటీ చైర్మన్ పిట్టల సత్యం,పెద్దోజు జగదీష్ తహసీల్దార్ కార్యాలయం జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ పాల్గొన్నారు.



## విజయదుర్గ సేవ సమితి ఆధ్వర్యంలో
# ఘనంగా బోనాల పండుగ

జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం సెప్టెంబర్ 27 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి (గంగాధర మధుసూదన్)గొల్లపెల్లి మండల కేంద్రం లో శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయం విజయ దుర్గ సేవాసమితి నవరాత్రులు ఉత్సవాలలో భాగంగా బోనాల పండుగ ఘనంగా నిర్వహించారు పండుగలో మహిళలు బోనాలు ఎత్తి అమ్మవారికి బోనలు సమర్పించి. ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని బోనాలు తీసుకొస్తున్న వారికి ఆహ్వానం పలికారు. రాత్రి 07 గంటలకు గ్రామ పంచాయతీ వద్ద పూజా కార్యక్రమం నిర్వహించిన అనంతరం ఊరేగింపుగా రోడ్డు నుంచి శ్రీ భక్తాంజనేయ స్వామి దేవస్థానం వరకు కళాకారులతో బోనాల జాతర ఊరేగింపు జరిగింది. గ్రామ ప్రజల శ్రేయస్సుకొరకు ఈ కార్యక్రమం నిర్వహించారు. గత కొన్ని సంవత్సరాల నుండి దుర్గమ్మకు బోనాలు సమ్పరిస్తుండటం ఆనవాయితీగా వస్తోంది. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు.

# డబల్ బెడ్ రూమ్ ఇండ్లు సాధించేంతవరకు ఉద్యమిస్తాం...



మన సాక్షి గొంతుక /తొర్రూరు. సెప్టెంబర్ 27. తోరూర్ పట్టణ కేంద్రంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పూర్తయి రెండు సంవత్సరాలు గడిచినప్పటికీ లబ్ధిదారులకు ఇల్లు మంజూరు చేయాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమం శనివారం తోరూర్ ఆర్డీవో అధికారులకు వినతి పత్రం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఇవ్వడం జరిగింది. ఈ ధర్నా అనంతరం జరిగిన సమావేశం సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఎండి. యాకుబ్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ.. గత ప్రభుత్వం కట్టిన డబల్ బెడ్ రూమ్ ఇల్లు ప్రభుత్వం పంచకుండా పేదలను మోసం చేసిందని ఐదు లక్షల డబుల్ బెడ్ రూములు కడితే రెండు లక్షల డబల్ బెడ్ రూమ్ లు మాత్రమే పేదలకు పంచారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గుణగంటి రాజయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు బొల్లం అశోక్, సోమిరెడ్డి, దర్గయ్య, సాంబయ్య, యాకయ్య, శ్రీను, వెంకటేశ్వర్లు, సోమయ్య, జితేందర్, ఉమా గాని యాకయ్య , అమీర్, బొల్లం మమత, ధర్మయ్య,శోభ, షమీనా, వరలక్ష్మి, అరుణ, రేణుక, అమీనా భవాని గడల సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# అరవ రోజు దుర్గామాతకు కుంకుమ పూజ కార్యక్రమం



మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడు: పాల్వాయి గ్రామంలో కనకదుర్గమ్మ ఆలయంలో ఆలయ పూజారి నిమ్మగడ్డ సత్యనారాయణ ఆధ్వర్యంలో దుర్గామాత ను ఆరవ రోజు శ్రీ లలితా త్రిపుర సుందరి దేవి అవతారం లో భక్తుల దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు యువత అందరూ పాల్గొన్నారు